


నల్లగొండ

సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

20 గురువారం ఆగస్టు 2026 పేజీలు: 3


## వరల్డ్ ఫోటో గ్రఫీ డే సందర్బంగా పాత్రికేయ ఫొటో గ్రాఫర్లకు ఘన సత్కారం




**నల్గొండ / హైదరాబాద్ – ఆగస్టు 19 (సత్యనిష్ఠ):** వరల్డ్ ఫోటో గ్రఫీ డే సందర్భంగా వివిధ వార్త పత్రికలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సత్కరించి, మెమొంటో, సర్టిఫికెట్ ను అందించడం జరిగింది. ఒక్క క్లిక్ తో మనస్సును తాకే శక్తీ, దేశాన్ని కదిలించే శక్తీ, శాసించే శక్తీ ఒక్క ఫొటోకు మాత్రమే ఉంటుంది. అలాంటి ఫోటోలను తీసే ఫోటో గ్రాఫర్లకు అభినందించడం బాధ్యతాయుతమైన చర్యగా భావించి సన్మాన కార్యక్రమాలను నిర్వహించాము. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత ది హన్స్ ఇండియా ఫోటోగ్రాఫేర్ శ్రీనివాస్ శెట్టి, స్కై ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# పాఠాలు చెప్పిన టీచర్‌ను హతమార్చిన విద్యార్థులు

- **ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసును ఛేదించిన జిల్లా పోలీసులు**
- **శాస్త్రీయ దర్యాప్తుతో కీలక ఆధారాలు సేకరణ**
- **దోపిడీ కోసం జరిగిన దారుణ హత్యగా నిర్ధారణ**
- **ఇద్దరు పదో తరగతి విద్యార్థుల అరెస్ట్**
- **“బాబు” అనే ఒక్క మాటతో హత్య మిస్టరీ వీడింది**
- **రూ.1.54 లక్షల నగదు, కత్తి, ఐఫోన్, సెల్‌ఫోన్లు, గ్లౌజులు, మాస్కులు స్వాధీనం**
- **జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ-ఆగస్టు 19 (సత్య నిష్ట)**

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో హత్యకు గురైన నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపరెడ్డిని హత్య చేసిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు.ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ శరత్చంద్ర పవర్ బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. క్రైమ్ నెం.:150/2026 సెక్షన్: 103 బీఎన్ఎస్ పోలీస్ స్టేషన్: కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్లో నమోదు అయినదని అన్నారు. 2026 ఆగస్టు 11న కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది.ఈ కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, సీసీటీవీ ఫుటేజీలు, డాగ్ స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్లు, పాత నేరస్తుల వివరాలు, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్ల వెరిఫికేషన్ తదితర అంశాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగించారు.ప్రత్యేక బృందాలు హత్య జరిగిన ప్రాంతంతో పాటు సుమారు 30 కిలోమీటర్ల పరిధిలోని 70కి పైగా సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను రాత్రింబవళ్లు పరిశీలించాయి. సుమారు 40 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ దర్యాప్తులో 80 మందికి పైగా అనుమానితులను విచారించారు.




**“బాబు” అనే ఒక్క మాటతో మిస్టరీ ఛేదన**

హత్యకు ముందు రూపారెడ్డి తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతుండగా చివరిసారిగా “బాబు” అని పలికారు. అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో, ఆ ఒక్క మాటనే పోలీసులు కీలక ఆధారంగా తీసుకుని విచారణ ప్రారంభించారు. దర్యాప్తులో రూపారెడ్డి పాఠశాలలో విద్యార్థులను సాధారణంగా “బాబు” అని సంబోధించేవారని గుర్తించారు. దీంతో విచారణ విద్యార్థుల వైపు మళ్లింది. ప్రిన్సిపల్ మృతికి సంతాపంగా పాఠశాల కు ఆరు రోజుల సెలవులు ప్రకటించడంతో విచారణలో కొంత ఆలస్యం జరిగినా, పాఠశాల తిరిగి ప్రారంభమైన తర్వాత విద్యార్థులను సున్నితంగా విచారించారు. ఈ క్రమంలో రెండు రోజులుగా పాఠశాలకు హాజరుకాని కొందరు విద్యార్థులపై ప్రత్యేక నిఘా పెట్టారు. వారిలో ఐదుగురిపై అనుమానం వ్యక్తమవగా, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా ఇద్దరు పదో తరగతి విద్యార్థులపై అనుమానం బలపడింది. 2026 ఆగస్టు 19న ఉదయం సుమారు 11.30 గంటలకు పెండ్లిపాకల-దొనియాల ఎక్స్ రోడ్ వద్ద బైక్‌పై వస్తున్న ఇద్దరు విద్యార్థులను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద లోదుస్తుల్లో దాచిన రూ.1.54 లక్షల నగదు లభించింది. స్వాధీనం చేసుకున్న మూడు రూ.500 నోట్లపై రక్తపు మరకలు ఉండటంతో విచారణలో వారు హత్య చేసి నగదు అపహరించినట్లు అంగీకరించారు.

**చట్టంతో సంఘర్షణ పడిన బాలురు**

జేసీఎల్--1 -- 16 సంవత్సరాలు, పదో తరగతి విద్యార్థి, నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్, పుల్సింగ్ తండా, కొండమల్లేపల్లి మండలం.



జేసీఎల్--2 -- 16 సంవత్సరాలు, పదో తరగతి విద్యార్థి, నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్, పిల్యతండా, కొండమల్లేపల్లి మండలం.

**హత్యకు పథకం ఎలా రచించారు?**

ఇద్దరు విద్యార్థులు ఒకే హాస్టల్ గదిలో ఉంటూ జల్సాలు, చెడు వ్యసనాలకు అలవాటుపడ్డారు. తల్లిదండ్రులకు తెలియకుండా సెల్‌ఫోన్లు వినియోగిస్తూ సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించే మార్గాల కోసం వెతికేవారు.

కొద్ది రోజుల క్రితం హాస్టల్‌లో డబ్బులతో పట్టుబడడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి వారి తల్లిదండ్రుల సమక్షంలో మందలించారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని ఆయనపై కక్ష పెంచుకున్నారు. రూపారెడ్డి వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉంటుందని భావించి, ఆధారాలు దొరకకుండా ఎలా హత్య చేయాలనే విషయంపై సోషల్ మీడియాలో సమాచారం సేకరించి పథకం రచించారు.హత్యకు వారం రోజుల ముందే రెక్కీ నిర్వహించి, ఘటన జరిగిన రోజు సాయంత్రం ఎరుపు రంగు హుడీ, ప్యాంట్ తీసుకువచ్చి, కొండమల్లేపల్లిలో కత్తి, గ్లౌజులు కొనుగోలు చేశారు. రూపారెడ్డి ఇంటి సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని, ఒకరు బయట నిఘా ఉంచగా మరొకరు ఇంటి వెనుక భాగం నుంచి వంటగది మార్గంగా లోపలికి ప్రవేశించి కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు.

తర్వాత బెడ్‌రూమ్‌లో ఉన్న సుమారు రూ.2.50 లక్షల నగదును అపహరించి వెనుక గోడ దూకి పరారయ్యారు. నేరంలో ఉపయోగించిన కత్తి, గ్లౌజులు, మాస్కులు, సెల్‌ఫోన్‌ను చెట్ల పొదల్లో పడేసి, బట్టలు మార్చుకుని హుడీని డ్రైనేజీలో పడేసినట్లు విచారణలో వెల్లడైంది.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు**

- రూ.1.54 లక్షల నగదు
- మృతుడి ఐఫోన్
- హత్యకు ఉపయోగించిన కత్తి
- చేతి గ్లౌజులు
- మాస్కులు
- రెండు సెల్‌ఫోన్లు

**దర్యాప్తు చేసిన పోలీసు బృందానికి అభినందనలు**

ఈ కేసును విజయవంతంగా ఛేదించిన దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు, మల్లేపల్లి సీఐ ఎ. నవీన్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, మల్లేపల్లి ఎస్ఐ ఎ. రమేష్, చింతపల్లి ఎస్ఐ ఎం. రామ్మూర్తి, గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు, గుర్రంపోడు ఎస్ఐ ఎన్. వెంకన్న, సీసీఎస్ ఎస్ఐ యు. సురేష్‌తో పాటు కేసు దర్యాప్తులో పాల్గొన్న హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ అభినందించి రివార్డులు ప్రకటించారు.

**ఎస్పీ వ్యాఖ్యలు**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, నేరస్థులు ఎంత తెలివిగా వ్యవహరించినా శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో కూడిన దర్యాప్తు ద్వారా నేరాలను ఛేదించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి చిన్న ఆధారాన్ని విశ్లేషిస్తూ పనిచేసిన పోలీసు బృందాల కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

## కోదాడలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు





**కోదాడ - ఆగస్టు 19 (సత్యనిష్ట):** ప్రభుత్వం ఫోటో్గ్రాఫర్లను కళా కారులుగా గుర్తించాలనీ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం కోదాడ లో ఘనంగా నిర్వహించారు. ది కోదాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో్గ్రఫీ పితా మహుడు లూయిస్ డాగురె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణం లో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటో గ్రాఫర్లు మాట్లాడు తూ ప్రభుత్వం ఫోటో గ్రాఫర్లను కళా కారులుగా గుర్తించా లని కోరారు. రాష్ట్రం లో కొన్ని వేల కుటుంబాలు ఫోటో గ్రఫీ వృత్తి మీదే ఆధార పడి జీవిస్తున్నారని ఇదే వృత్తి ని నమ్ము కున్న ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదు కోవాలని అన్నారు. ఈ కార్య క్రమం లో సంఘ అధ్యక్షులు వర్మ, ప్రధాన కార్యదర్శి కర్న స్వామి, సీనియర్ ఫోటో గ్రాఫర్లు జెమిని నరేష్, షరీఫ్, సాయి వంశీ, రాంబాబు, చిత్తూరు శేషు, రామకృష్ణ రాగం, ఉపేందర్, మణికంఠ, కోటేశ్వరరావు, సైదా, వీరస్వామి, రఫీ, నాగరాజు, హరీష్, ప్రవీణ్, ఉపేందర్, అహ్మద్, ఫోటో్గ్రఫీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సర్టిఫికెట్లపై విచారణ జరపాలి

- రమావత్ సక్రు నాయక్



**నల్లగొండ-ఆగస్టు 19( సత్య నిష్ఠ )**

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అర్హత లేని వ్యక్తులకు డబ్బులు తీసుకుని దివ్యాంగుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి అన్ని అనుమానాస్పద సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రు నాయక్ రమావత్ డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేశారు. జిల్లాలో ఒక్కో దివ్యాంగుల సర్టిఫికెట్ కోసం సుమారు రూ.40 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో జారీ చేసిన సర్టిఫికెట్లను పునఃపరిశీలించి, నకిలీ లేదా అక్రమంగా జారీ చేసినట్లు తేలితే సంబంధిత అధికారులు, సిబ్బంది, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజమైన దివ్యాంగులకు న్యాయం జరిగేలా, అర్హులైన వారికే ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ఈ అంశంపై అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## జీవో నెంబర్ 3ను వెంటనే పునరుద్ధరించి శాసనసభలో తీర్మానం చేయాలి

- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్




**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా రేఖ పల్లి సెంటర్ లో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సున్నం రాజులు, పులి సంతోష్ పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సున్నం రాజులు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాల శాసనసభ సమావేశాలు జరుగుతున్న తరుణంలోనే జీవో నెంబర్ 3ను వెంటనే పునరుద్ధరించి, చట్టబద్ధత కల్పించేలా శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు జీవనాధారంగా ఉన్న జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఇప్పటికే పాడేరు, సీతంపేట, కేఆర్‌పురం, రంపచోడవరం వంటి జిల్లా కేంద్రాల్లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, ముట్టడి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ దీక్షలకు సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన ఆదివాసీ ఉద్యమాల నేపథ్యంలో ఇచ్చిన హామీలను కూడా రాష్ట్ర మంత్రి సంధ్యారాణి వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులపై ప్రభుత్వాలు చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని, గిరిజన మంత్రులు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో ఆదివాసీల సమస్యలపై గళం విప్పాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక ఆదివాసీ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో 100 శాతం స్థానిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆదివాసీ ప్రజలంతా ఐక్యంగా మద్దతు పలికారు ఈ దీక్ష లో పాల్గొన్న ఎంపీపీ కారంలక్ష్మి సుందరయ్య ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ మాజీ సర్పంచ్ పూనెం సరోజినీ చిన్న బాబు గొర్రె వెంకటేష్ సత్తిబాబు పండా వెంకటేష్ పాండు తదితరులు గిరిజన ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు

## సత్తా చాటిన కోదాడ ఫోటోగ్రాఫర్ జెమినీ నరేష్





**కోదాడ - ఆగస్టు 19 (సత్యనిష్ఠ):** ప్రపంచ ఫోటో్గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సహకారంతో హుస్సేన్ ఖాన్ నిర్వహించిన పోటీల్లో కోదాడకు చెందిన జెమినీ నరేష్ రెండు విభాగాల్లో అవార్డులు సాధించి ప్రతిభ చాటారు. చైల్డ్ విభాగంలో ద్వితీయ బహుమతి, నేచర్ (ప్రకృతి) విభాగంలో ప్రోత్సాహక బహుమతి కైవసం చేసు కున్నారు. ?ఖమ్మంలో నిర్వ హించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా అదనపు డీసీపీ బోజ్జ రామానుజం చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారా లను అందు కున్నారు. ఈ సందర్భంగా జెమినీ నరేష్ మాట్లాడు తూ తన ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన హెచ్.కె. హుస్సేన్ ఖాన్‌కు, ఖమ్మం జిల్లా అసోసియేషన్ ప్రతి నిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాది ఒక కులం కాదు.. ఒక కుటుంబం

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న గిరిజనేతర నిర్వాసితుల కుటుంబాలను విడదీసి వేర్వేరు ప్రాంతాలకు తరలించడం సమంజసం కాదని, తమ బంధువులు, కుటుంబ సభ్యులు, పరిచయస్తులు ఉన్న ప్రాంతాల్లోనే వడ్డీ గూడెం గ్రామస్తులకు పునరావాసం కల్పించాలని వి.ఆర్.పురం మండల వైస్ ఎంపీపీ భవాని అధికారులను కోరారు.గతంలో ప్రాజెక్టు అధికారులు ఇచ్చిన హామీ మేరకు గిరిజనేతర పోల వరం నిర్వాసితులందరికీ ఒకే ప్రాంతంలో పునరావాసం కల్పించి, అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసిన అనంత రం మాత్రమే తరలింపు చర్యలు చేపడతా మని చెప్పారని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం గిరిజనేతర నిర్వాసిత కుటుంబా లకు తాడువాయి, కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల్లో ఇళ్ల కేటాయింపులు చేసి, ఒడ్డు గూడెం గ్రామంలో మరి కొన్ని కుటుంబాల కు మాత్రమే కొత్తపల్లికి తరలించే చర్యలు చేపట్టడం వల్ల కుటుంబాలు, బంధువులు విడిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపల్లి ప్రాంతానికి వెళ్లడం తమకు ఇష్టం లేదని పలువురు. నిర్వాసి తులు చెబుతున్నారని, తరతరాలు గా బంధాలు, అనుబంధాలతో కలిసిమెలిసి జీవిస్తున్న కుటుంబాలను ఒక్కసారిగా వేర్వేరు ప్రాంతాలకు పంపడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని భవాని



తెలిపారు. “మాది ఒక కులం కాదు.. ఒక కుటుంబం. మా బంధాలు, అనుబంధాలు ఉన్న ప్రాంతాల్లోనే మమ్మల్ని కలిపి పునరావాసం కల్పించాలి. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న నిర్వాసిత కుటుంబాలను విడదీయకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలి” అని వైస్ ఎంపీపీ భవాని అధికారులను కోరారు. విఆర్.పురం గ్రామంతో పాటు తాడువాయి, కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల్లో అవసరమైనన్నీ ఇళ్లను నిర్మించి, గిరిజనేతర నిర్వాసిత కుటుంబాలందరికీ ఒకే ప్రాంతంలో పునరావాసం కల్పించాలని ఆమె ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## మై ఆటో ఇస్ సేఫ్ అనే స్టిక్కర్ వేసిన ఆటోలో ప్రయాణం



**కోదాడ – ఆగస్టు 19 (సత్య నిష్ఠ):** ప్రతి ప్రయాణికులు చేర వేయడం సురక్షితం అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. కోదాడ పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్లో మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమంలోపాల్గొన్నారు. పట్టణంలోని 750 ఆటో లకు క్యూఆర్ కోడ్ స్కానర్ స్టిక్కర్ లాను వేసినట్లు తెలిపారు. ఈ స్టిక్కర్ ఉన్న వాహనంలో ప్రయాణించడం వలన మహిళలు, విద్యార్థినిలు సురక్షితంగా వారి గమ్య స్థానం చేరుకోవచ్చు అని తెలిపారు. ఈ స్టిక్కర్కు ఉన్న స్కానర్ ద్వారా ఆటో డ్రైవర్ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఆ వాహనం నడిపే వ్యక్తి అనుచితంగా ప్రవర్తించిన వెంటనే క్యూఆర్ కోడ్ సహాయంతో పోలీసులకు సమాచారం అందించ వచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులకు ఆటో డ్రైవర్లకు విద్యార్థినీలు రాఖీ కట్టారు. అనంతరం ఆటోలకు మై ఆటో ఇస్ సేఫ్ అనే యాప్ ను ప్రారంభించి ఆటోలకు స్వయంగా క్యూఆర్ కోడ్ స్టిక్కర్ అంటించి ఆటోలను ప్రారంభించారు.

## డిగ్రీ (దోస్తు) ఆన్‌లైన్ ప్రవేశాల గడువును మరో 15 రోజులు పొడిగించాలి

- **ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ ని కలిసి విజ్ఞప్తి చేసిన లింగంగౌడ్**



**హైదరాబాద్–ఆగస్టు 19 (సత్య నిష్ఠ):** రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ఆగస్టు 18న ముగిసిందని అధికారులు ప్రకటించిన నేపథ్యంలో డిగ్రీ ప్రవేశాల గడువును మరో 15 రోజులు పొడిగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ స్పాట్ కౌన్సిలింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున ఇంజనీరింగ్‌లో సీట్లు రాని విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరే అవకాశం ఉందన్నారు. అలాంటి విద్యార్థులకు అవకాశం కల్పించాలంటే డిగ్రీ ప్రవేశాల గడువును పొడిగించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి డిగ్రీ ప్రవేశాల గడువును మరో 15 రోజుల పాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిగ్రీలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని అన్నారు. ఆయన వెంట శ్రీకాంత్ ఉన్నారు.

## ఉత్తుత్త మాటలతో ఎంతకాలం నమ్మించి నట్టేట ముంచుతారు

- **కోదాడ మాజీ ఎమ్మెల్యే, బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ – ఆగస్టు 19 (సత్యనిష్ఠ)** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందించాలి, సకాలంలో బిల్లులు చెల్లించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను అప్పుల ఊబి లోకి కూరుకు పోకుండా ఆదు కోవాలనీ, ఉన్న కాలువలకు నీరు ఇవ్వ లేక కొత్త కాలువల ప్రకటనలు, కోదాడ నియోజకవర్గంలో పద్మావతి రిటైల్ గా – నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో ఉత్తమ్ కుమార్ రెడ్డి హోల్ సేల్ గా కమిషన్లు దందా ఉత్తం పద్మావతి కి రిబ్బన్ కటింగ్ కార్యక్రమాలు మరియు రీల్స్ మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజల సమస్యల పరిష్కారంపై ఎందుకు లేదనీ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న పేద లబ్ధిదారులకు ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. మోతే మండలం మామిళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాల యాపన చేస్తోందని విమర్శిం చారు. ప్రభుత్వం ప్రకటనలు చేయడా నికే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో దళారులు, కాంట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా విక్రయించు కుంటున్న పరిస్థితి నెలకొందని ఆయన ఆరోపించారు. పేదలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం చేపడు తున్నారని, వారికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందు కోసం రెవెన్యూ లేదా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టోకెన్ విధానం అమలు చేసి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా ఇసుక అందించాలని డిమాండ్ చేశారు. మోతే మండలం విబులాపురం గ్రామంలో 102 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టారని, అప్పులు చేసి నిర్మాణాలు కొన సాగిస్తు న్నప్పటికీ బిల్లులు సకాలంలో అందక పోవడం తో వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం పేదల సమస్యలను పట్టించు కోకుండా కేవలం ప్రకటన లకు పరిమితం కావడం సరి కాదన్నారు. అదే విధంగా మోతే మండలంలో 22ఎల్ కెనాల్ డిజిటలైజేషన్ పనుల పేరుతో రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు చేసిందని, అయితే క్షేత్ర స్థాయిలో పనులు మాత్రం ముందుకు సాగడం లేదని, రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేశామని చెబుతున్న ప్రభుత్వం, అందులో వాస్తవంగా ఎంత నిధులు విడుదల చేశారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. భూసేకరణ పూర్తయిందా అని, భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించారా, ప్రాజెక్టు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి అనే విషయా లపై ప్రభుత్వం, అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం లేక పోవడం తో భూములు కోల్పోయిన రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు పరస్పర సమన్వయం తో వ్యవహరించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉన్న కాలువలకు సక్రమంగా నీరు అందించ లేని పరిస్థితిలో కొత్త కాలువలు తీసుకొస్తామని ఉత్తమ్ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని బొల్లం మల్లయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. ఉన్న కాలువలను మరమ్మతులు చేసి, వాటికి అవసరమైన నీటిని అందించడంపై దృష్టి పెట్టకుండా కొత్త ప్రాజెక్టులు, కొత్త కాలువల పేరుతో ప్రచారం చేయడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డులపై ఫోటోలు ముద్రించే పేరుతో వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుబారా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాల్సిన నిధులను అనవసర ప్రచార కార్యక్రమాలకు ఖర్చు చేయడం స రికాదన్నారు. అదే విధంగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోతే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని దీని వల్ల రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసు కోవాలని కోరారు. మోతే మండలాన్ని సస్యశ్యామలంగా ఉంచుటకు సాగునీరు, త్రాగునీటి కొరకు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయం తో పని చేసి భూసేకరణ, నష్ట పరిహారం, కాలువల నిర్మాణం, సాగునీటి సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా తదితర సమస్య లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై ఐక్యంగా కదులుదాం

- **ఈనెల 29, 30, 31తేదీల్లో భువనగిరి నుండి ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర**
- **31న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా**
- **సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి–ఆగస్టు 19 (సత్య నిష్ఠ):** భువనగిరి జిల్లా నూతనంగా ఏర్పడి దశాబ్దం అవుతున్న ఇంతవరకు ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పురోగతి సాధించలేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నర్సింహ్మ విమర్శించారు. బుధవారం పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం గుర్రం రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగక ఈ సమావేశ ంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లాకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అని అన్నారు. లక్షల మంది చిన్న, సన్నకారు మధ్యతరగతి రైతాంగం వ్యవసాయ ఆధారంగా తమ కుటుంబా లను పోషించుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో సాగుకు కీలకమైన బస్వాపురం, గంధమల్ల, చర్లగూ డెం లాంటి బహుళార్థక సాదక ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల ఏళ్ల తరబడి పనులు పెండింగ్లో ఉన్నా యని తెలిపారు. ఈ ప్రాజెక్టులకు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చిన్న నీటి కాలువలైన బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువల పూర్తికి కూడా నిధులు



కేటాయించాలని, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఈనెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి అంబేద్కర్ స్టాచ్ నుండి హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించి వేలాది మందితో 31వ తేదీన మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. పాదయాత్ర ప్రారంభ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ శాసనమండలి మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మహాధర్నకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోట రామచం ద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు గ్రామ నాయకులు ముద్దం సత్తయ్య, గుర్రం రామచం ద్రారెడ్డి, పగిళ్ల వేణుగోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.